సంపుటి: 1 | సంచిక: 10 | పేజీలు: 4 | వెల: 2/- గురువారం, 11 ఆగస్టు 2022
Circulated in: Hyderabad, Siddipet, Sircilla, Khammam, Karimnagar, Nizamabad, Jangaon, Warangal, Mahaboobnagar, Kurnool, Vijayawada, Rajahmundry, Vizag



## తెలంగాణ బిజెపి ఇన్చార్జిగా
# సునీల్ బన్సల్

- తరుణ్ చుగ్ స్థానంలో బన్సల్‌ను నియమిస్తూ నడ్డా ప్రకటన
- హోంమంత్రి అమిత్ షాకు కుడిభుజంగా పేరు

## ముగిసిన వెంకయ్య
# పదవీ కాలం



- నిజాయితీ రాజకీయాలకు నిలవుటద్దం
- రాజకీయాల్లో స్వశక్తితో ఎదిగిన నేత వెంకయ్య
- వాజపేయి, అద్వానీ ఆయన ప్రసంగాన్ని ముగ్ధుల్కై వినేవారు
- మోడీ కుట్రలతో బిజెపికి దూరమయ్యారని చర్చలు

**న్యూఢిల్లీ, ఆగస్టు 10 (యదార్థవాది):** నిబద్ధ రాజకీయాలకు రాజ్యసభ చైర్మన్, ఉపరాష్ట్ర పతి వెంకయ్యనాయుడు పెట్టింది పేరు. ఆయన రాజకీయాల్లో ఉన్నత విలువలు పాటించారు. ఈ కాలంలోనూ ఇంకా నిజాయితీ రాజకీ యాలు కొనసాగించడం ఆయనకు మాత్రమే సాధ్యం అయ్యింది. వాజ్ పేయ్, అద్వానీ, మురళీ మనోహర్ జోషి లాంటి ఉద్దండులతో కలసి పనిచేయడం ద్వారా ఆయన తన రాజకీయ జీవితాన్ని మెరుగు పరచుకున్నరే తప్ప మురుగు అంట నీయలేదు. రాజకీయాల్లో ఏనాడూ పద వుల కోసం వెంపర్లాడలేదు. అందుకే దేవుడి తరవాత తనకు వాజ్‌పేయ్, అద్వానీ అంతటి వారని నిర్మొహమాటంగానే చెప్పారు. నిజానికి మోడీ ఈ మాట అనాలి కానీ అలా అనడం లేదు. అయితే బిజెపి రాజకీయాల నుంచి వెంకయ్యను తప్పించాలన్న పెద్ద కుట్రలో భాగంగానే ఆయన ఉపరాష్ట్రపతిని చేసి ఐదేళ్లుగా పార్టీకి దూరం చేశారు. నిజానికి మోడీ కుత్సిత రాజకీయాలకు ఓ రకంగా అద్వానీ,మురళీమనోహర్ జోషిలు బలయ్యారు. వెంకయ్యకు పదవి కట్టబెట్టి బలిచేశారు. అందుకే ఆయన బుధవారంతో పదవీవిరమణ చేస్తున్నారంటే అందరికంటే ఎక్కువగా బిజెపిలోని నిజాయితీ రాజకీయ నేతలే ఎక్కువగా బాధపడుతున్నారు. ఉమ్మడి ఎపిలో పార్టీ అధ్యక్షుడిగా, ఎమ్మెల్యేగా, భారతీయ జనతా పార్టీ ప్రధాన కార్యదర్శిగా, పార్టీ అధ్యక్షుడిగా అధికార ప్రతినిధిగా, రాజ్యసభ సభ్యుడుగా, కేంద్ర మంత్రిగా, ఉప రాష్ట్రపతిగా ఆయన ఏ పదవిలో ఉన్నా నిబద్ధ రాజకీయాలకు మాత్రమే కట్టుబడి పనిచేశారు. ఆయనకు సన్నిహితంగా మెలిగిన వారికి ఈ విషయం మరింతగా అర్థం అవుతుంది. బిజెపి నేతల్లో ఉత్తరాదిన తెలిసిన మిగతా 2లో...

## సుప్రీం తదుపరి
# సిజేగా లలిత్

- అధికారికంగా ఉత్తర్వులు జారీ చేసిన కేంద్రం
- ఈ నెల 27న సుప్రీం సిజెగా ప్రమాణ స్వీకారం



**న్యూఢిల్లీ, అగస్టు 10 (యదార్థవాది) :** భారత తదుపరి ప్రధాన న్యాయమూర్తి ఎవరన్న దానిపై కేంద్రం స్పష్టత ఇచ్చింది. సుప్రీంకోర్టు 49వ సీజేగా జస్టిస్ ఉదయ్ ఉమేష్ లలిత్‌ను నియమిస్తూ కేంద్ర ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసింది. సుప్రీంకోర్టు 49వ భారత ప్రధాన న్యాయమూర్తిగా ఉదయ్ ఉమేష్ లలిత్‌ను భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము బుధవారంనాడు నియమించారు. ఈ ఆగస్టు 27వ తేదీ నుంచి ఆయన నియామకం అమలులోకి వస్తుంది. కొత్త సీజేఐ పేరును సిఫారసు చేయాలని కోరుతూ ఆగస్టు 3వ తేదీన కేంద్ర న్యాయశాఖ మంత్రి కిరణ్ రిజిజు సీజేఐ సెక్రటేరియట్‌కు లేఖ పంపారు. ఆ మరుసటి రోజే సీజేఐ ఎన్.వి.రమణ సుప్రీంకోర్టులో సెకెండ్ మిగతా 2లో...

## తెరాసలో
# మునుగోడు..

- మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్లకు టిక్కెట్ ఇవ్వద్దన్న నేతలు
- అత్యవసరంగా మంత్రి జగదీశ్‌రెడ్డి నివాసంలో భేటీ
- అసమ్మతి నేతలతో చర్చించి బుజ్జగించిన మంత్రి
- బరిలోకి దిగేందుకు లెఫ్ట్ నేతల యత్నాలు



**హైదరాబాద్, (యదార్థవాది) :** తెలంగాణలో ఊహించని పరిణామాల మధ్య కోమటిరెట్టి రాజగోపాల్ రెడ్డి.. కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసిన విషయం తెలిసిందే. కోమటిరెడ్డి రాజీనామాను స్పీకర్ పోచారం శ్రీనివాస్ ఆమోదించడంతో మునుగోడులో ఉప ఎన్నిక అనివార్యమైంది. దీంతో, మునుగోడులో ఉప ఎన్నికపై ప్రతిపక్ష పార్టీలతో సహా అధికార పార్టీ సైతం ఫోకస్ పెట్టింది. ప్రస్తుతం తెలంగాణలో పొలిటికల్ హీట్ అంతా మునుగోడుపైనే ఉంది. అధికార పార్టీతో సహా ప్రతిపక్ష పార్టీలు కూడా మునుగోడుపైనే ఫోకస్ పెట్టాయి. ఉప ఎన్నికల బరిలో ఎవరిని పోటీలో నిలపాలి అని కసరత్తులు చేస్తున్నాయి. అధికార టీఆర్ఎస్ ఎలాగైనా మునుగోడులో గులాబీ జెండా ఎగురవేయాలని పావులు కదుపుతుండగా ఊహించని అసమ్మతి సెగ తగిలింది. ఉపఎన్నికకు సిద్ధమవుతున్న మునుగోడులో తెరాస నాయకుల మధ్య విబేధాలు బయట పడ్డాయి. మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డికే మళ్లీ అవకాశం ఇవ్వనున్నట్ల తెరాస కీలక నేతలు సంకేతాలు ఇవ్వడంతో పలువురు నేతలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. కూసుకుంట్లకు మిగతా 2లో...



## నిండుకున్న
# సాగర్ జలాశయం

- నేడు గేట్లు ఎత్తి దిగువకు నీటి విడుదల
- భద్రాచలం వద్ద కొనసాగుతున్న వరద
- మరో రెండురోజుల పాటు తేలికపాటి వర్షాలు

**హైదరాబాద్, అగస్టు10 (యదార్థవాది) :** ఎగువన కురుస్తున్న భారీ వానలకు నాగార్జున సాగర్ ప్రాజెక్టుకు శ్రీశైలం నుంచి భారీగా ఇన్ ఫ్లో వస్తోంది. దీంతో సాగర్ పూర్తిస్థాయి నీటిమట్టానికి చేరువలో ఉంది. ఈ క్రమంలో గురువారం ఉదయం 6.30 గంటలకు క్రస్ట్ గేట్లు ఎత్తి దిగువకు నీటి విడుదల చేయనున్నారు. ఈ నేపథ్యంలో తట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని డ్యామ్ అధికారులు సూచించారు. ఈ విషయాన్ని డ్యాం అధికారులు అధికారికంగా ప్రకటించనున్నారు. ఇదిలావుంటే భద్రాచలం దగ్గర మళ్లీ గోదావరి ఉధృతి పెరిగింది. భద్రాచలం దగ్గర 49.3 అడుగులకు గోదావరి నీటిమట్టం చేరింది. ప్రస్తుతం అక్కడ రెండో ప్రమాద హెచ్చరిక కొనసాగుతుంది. ముంపు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరికలు జారీ చేశారు. వరద ప్రభావంతో భద్రాచలం నుంచి దమ్ముగూడెం, చర్ల, వెంకటాపురానికి బస్సులను బంద్ చేశారు. మరోవైపు రాష్ట్రంలో రాగల రెండు రోజులు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం పేర్కొంది. బుధవారం రాష్ట్రంలోని పలుప్రాంతాల్లో చాలా ప్రాంతాల్లో తేలికపాటి వర్షాలు కురుస్తాయని పేర్కొంది. ఆదిలాబాద్, మిగతా 2లో...

## నగ్న వీడియో కాల్ వ్యవహారంలో
# కీలక పరిణామం

- ఇంగ్లండ్‌లో ఎవరో మార్ఫింగ్ చేసి పోస్ట్ చేశారు
- ఒకరినుంచి ఒకరికి ఫార్వర్డ్ అయ్యిందని గుర్తింపు
- అది ఒరిజనల్ వీడియో కాదని తేల్చిన అనంత ఎస్పీ
- అది ఒరిజనల్ కాదని ముందే చెప్పానన్న ఎంపి మాధవ్ మిగతా 2లో...



**అనంతపురం, అగస్టు10 (యదార్థవాది) :** గత కొద్దిరోజులుగా సోషల్ మీడియాలో కలకలం రేపుతున్న ఎంపీ గోరంట్ల మాధవ్ నగ్న వీడియో కాల్ వ్యవహారంలో కీలక పరిణామం చోటుచేసుకుంది. వీడియోను ఒరిజనల్ అని నిర్ధారించలేకపోతున్నామని అనంతపురం ఎస్పీ ఫకీరప్ప తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా సంచలనం రేకెత్తించిన వైకాపా ఎంపీ గోరంట్ల మాధవ్ వ్యవహారంపై అనంతపురం

## కాశ్మీర్‌లో భారీ..
# విధ్వంసానికి కుట్ర

- స్వాతంత్య దినోత్సవానికి ముందు 30 కేజీల పేలుడు పదార్థాలు స్వాధీనం

**శ్రీనగర్, అగస్టు10 (యదార్థవాది) :** స్వాతంత్ర్య వజ్రోత్సవాల వేళ జమ్ము కశ్మీర్‌లో భారీ ఉగ్రకుట్రను బలగాలు భగ్నం చేశాయి. స్వాతంత్య్ర దినోత్సవానికి ముందు 30 కేజీల పేలుడు పదార్థాలను స్వాధీనం చేసుకున్నాయి. మరోవైపు, కశ్మీర్‌లో భద్రతా దళాలకు, ఉగ్రవాదులకు మధ్య ఎన్‌కౌంటర్ ప్రారంభమైంది. ముగ్గురు ముష్కరులను బలగాలు చుట్టుముట్టాయి. పుల్వామాలోని తహాబ్ క్రాసింగ్ వద్ద 25-30 కేజీల ఐఈడీని రికవరీ చేసుకున్నట్లు భద్రతా దళాలు వెల్లడించాయి. దీంతో భారీ ఉగ్ర ముప్పు తప్పినట్లైంది. పుల్వామా పోలీసులు, భద్రతా దళాలకు ఐఈడీ రవాణా గురించి పక్కా సమాచారం మిగతా 2లో...



